
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

# నేను మారాను!

**-పల్లి ఉమాప్రసాద్**



"సార్" అన్న అటెండర్ హనుమంతు పిలుపునకు చదువుతున్న ఫైల్లోంచి తలెత్తి అతని వైపునకు తిరిగి చూశాను 'ఏమిటన్నట్లుగా'.

"ఏమీ లేదు సార్! మా ఇంటావిడ కలర్‌టీవీ కొనమని ఒకటే నసపెడ్తుంది సార్"

'ఎప్పుడూ లేనిది ఏమిటో ఈరోజు ఇంటి విషయాలు చెబుతున్నాడు' అనుకుంటూ.

"అయితే కొనేసెయ్ హనుమంతూ! ఇప్పుడు కలర్‌టీవీ చాలా అవసరం. నువ్వు ఉదయమే ఆఫీసుకొచ్చేస్తే సాయంత్రం నువ్వు ఇంటికెళ్ళేవరకూ ఆ అమ్మాయికి కాలక్షేపం కావాలి కదా!'' ఉదారంగా సలహా ఇచ్చేశాను.

"అందుకే మీ దగ్గర పదివేలుంటే అప్పివ్వండి సార్. తొందరలోనే మీ అప్పు నేను తీర్చేస్తాను సార్''

అంటూన్న హనుమంతు మాటలకు ఒక్కసారిగా గతుక్కుమన్నాను. ఏదో సలహాయేగదాని ఉచితంగా ఇచ్చేద్దామనుకుంటే ఇదేమిటిలా రివర్స్ అయిందనుకుంటూ-

"కాని.. నా పరిస్థితికూడా నీకు తెలియందికాదు. నాదగ్గరంత డబ్బెక్క డిది!''తిరిగి హనుమంతునే అడిగాను నా తెలివితేటలుపయోగిస్తూ.

"అందుకే నాకొక ఐడియా వచ్చిందిసార్! మీ దగ్గరున్న క్రెడిడ్‌కార్డుతో నాకు టీవీ కొనిపించండి సార్! మీరు కట్టే అమౌంట్ ప్రతీ నెలా జీతం రాగానే నేను మీకిచ్చేస్తాను'' అంటూ నా అంగీకారంకోసం ఆశగా నావైపే చూడసా



## విశిష్ట ఎంపిక

తెలుగులో మంచి హీరోయిన్‌గా గుర్తింపు పొందిన అందాలభామ స్నేహ చుట్టూ ఇప్పుడు అవకాశాలు తిరుగుతున్నాయేమో అన్పిస్తోంది. మొన్నామధ్య విడుదలైన శ్రీరామదాసు మంచి హిట్ కావడంతో ఇప్పుడు కొత్తగా జగపతిబాబుతో కలిసి 'పెళ్ళైనకొత్తలో..' అనే చిత్రంలో నటి స్తోంది. మొత్తానికి అలనాటి నటి సౌందర్య తరహాలో ఈమె మంచి చిత్రాల్నే ఎంపికచేసుకుంటున్నట్టు ఉంది.




గాడు హనుమంతు.

"ముందు ముందు మీ అవసరాలకు చాలా ఉపయోగపడ్తుంది సార్..తీసుకోండి ప్లీజ్'' అంటూ మొహమాటపెట్టేసి మరీ నాకా క్రెడిట్‌కార్డ్ని అంటగట్టారు ఓ బ్యాంక్‌వాళ్ళు.

కానీ అది తీసుకున్న దగ్గర్నుండి ఇప్పటివరకూ ఒక్కసారీ వాడలేదు. అవసరం పడకపోవడంతో హనుమంతు జీతం తక్కువకావడంతో అతను ఇంట్రెస్టుగా వెంటబడి తిరిగినా కూడా బ్యాంకు వాళ్లు అతనికి క్రెడిట్‌కార్డు ఇవ్వలేదు.

ఆ విషయం నాకు తెలుసు.

కాబట్టి పోనీలే సహాయం చేద్దామనుకుని-

"సరేలే హనుమంతు! నువ్వు చెప్పినట్లే నా క్రెడిట్‌కార్డు మీద నీకు కలర్ టీవీ కొనిపిస్తాను''అంటూ మాట ఇచ్చేశాను.

దాంతో హనుమంతు ముఖం దీపావళి నాటి చిచ్చుబుడ్డిలా వెలిగిపో యింది.

* * *

ఆ తర్వాత మంచిరోజు చూసుకుని హనుమంతుకి కలర్‌టీవీని నా క్రెడి ట్‌కార్డు మీద కొనిపించాను. అంతే ఇక ఆతర్వాత నుంచి నా కష్టాలు మొద లయ్యాయి.

మొదటి మూడునెలలు చాలా సిన్సియర్‌గా ఇన్‌స్టాల్‌మెంట్ డబ్బులు తీసుకొచ్చి నాకిచ్చాడు.

కానీ ఆ తర్వాతనుంచి "మా అమ్మాయి పుట్టినరోజుకి చాలా ఖర్చయి పోయింది సార్''అంటూ ఒక నెల

"మా మరదలు పెళ్లికి వెళ్ళొచ్చాం సార్.. ఈనెల ఇబ్బందిగా ఉంది సార్''అంటూ ఇంకొక నెలా ఇలా ఒక ఆరునెలలు ఏదో ఒక సాకు చెబుతూ ఇన్‌స్టాల్‌మెంట్స్ డబ్బులు కట్టకుండా మానెయ్యడంతో ఆ బరువంతా నామీద పడింది.

దాంతో నానెలసరి బడ్జెట్ ఒక్కసారిగా పెద్ద కుదుపునకు లోనై అతలాకు తలమైపోయింది.

నేనేమో తప్పనిసరిగా బ్యాంకువాళ్లకు కట్టాల్సి రావడం..వాడు సమయా నికి ఇవ్వకపోవడం

గట్టిగా అడుగుదామంటే ఏమైనా అనుకుంటాడేమో! అన్న అనుమానం ఏం చెయ్యాలో పాలుపోలేదు.

సరిగ్గా అదే సమయంలో రమణ గుర్తుకొచ్చాడు.

రమణ నా బాల్య స్నేహితుడు.

ప్రస్తుతం ఆఫీసులో నా కొలీగ్ కూడా.

"ఏరా ఆనంద్! ఇచ్చేముందు ఒక్కమాటైనా నాకు చెప్పావా? రోజూ ఆఫీసులో నన్ను కలుస్తూనే ఉంటావు కదా! ఇప్పుడు చూడు ఎంత ఇబ్బం దిపడుతున్నావో!

అయినా ఇంత మొహమాటం అయితే లాభం లేదురా. నువ్వు మారా లిరా!'' అంటూ క్లాస్ తీసుకున్నాడు హనుమంతు గురించి నేను రమణకు చెప్పడంతోనే.

రమణోపదేశాన్ని మౌనంగా తలవంచుకుని స్వీకరించాను.

తప్పదు మరి నెలకు పదిహేనువందలు పైనే క్రెడిట్‌కార్డుకి కట్టాల్సి వస్తుంది.

ఈ సమస్య నుండి ఎలాగైనా బయటపడితే చాలు. ఇలాంటి విషయా లను పరిష్కరించడంలో రమణది అందెవేసినచేయి.

* * *

తర్వాతి ఆదివారం ఇద్దరం కలిసి హనుమంతు ఇంటికెళ్లాం.

మేం అక్కడికి వెళ్ళేసరికి సకుటుంబ సపరివారసమేతంగా హాల్లో కూర్చుని టీవీని చూస్తున్నాడతను పరమ సంతోషంతో.

నన్ను చూసి ముఖాన నవ్వు పులుముకుని "రండిసార్" అంటూ ఆహ్వానించాడు.

"ఏం హనుమంతూ టీవీ బాగా వస్తుందా?"నెమ్మదిగా అడిగాను ఒకే సారి అసలు విషయం అడిగితే బావుండదని.

"ఏదో సార్ మీ దయవల్ల. కానీ కేబుల్‌కి నెలకు నూటయాభైరూపాయలు సమర్పించుకున్నా కూడా ఇదిగోండిసార్ ఇలా వస్తుంది. అంతా డిస్ట్రబెన్స్ సార్" అంటూ చికాకు చూపించాడు హనుమంతు కేబుల్ టీవీ వాళ్ల మీద.

సరిగ్గా అప్పుడే రంగంలోకి దిగాడు రమణ.

"చూడు హనుమంతూ!నువ్వు కేబుల్‌టీవీ వాళ్లకు నెలకు కట్టే నూటయాభై రూపాయలకే ఇంత బాధపడిపోతున్నావు, కేబుల్‌ని ఉపయోగిస్తూ అన్ని ఛానెల్స్‌చూస్తూ మీ కుటుంబసమేతంగా ఇంత ఆనందాన్ని పొందావు. అదే మా ఆనంద్ నీమీద జాలితో తన క్రెడిట్‌కార్డు మీద నీకు టీవీని కొనిచ్చినందుకు అతను ప్రతీనెలా దాదాపుగా పదిహేనువందలు కడుతున్నాడు. మా ఆనంద్ అమాయకుడు కాబట్టి నీకు టీవీని కొనిచ్చి నీ అప్పు తను బ్యాంక్‌కి కడుతూ తను వేరొకరి దగ్గర అప్పుచేస్తూ తను అప్పులపాలవుతున్నాడు.

ఇది నీకు మర్యాదగా ఉందా?" అంటూ గురిచూసి తన మాటలకు రామబాణంలా వదిలాడతను.

రమణ డైరెక్ట్ అటాక్‌కి ఒక్కసారిగా కంగుతిన్నాడు హనుమంతు.

అతని ముఖం ఎర్రగా అయిపోయింది అవమానంతో తన భార్య ముందే అలా అడిగేసరికి.

"అదికాద్సార్. ప్రతీనెలా ఏదొక ఇబ్బంది వచ్చిపడ్తుంది. అందుకే సార్‌కి డబ్బులు సర్దుబాటు చెయ్యలేకపోయానుసార్" అంటూ ఇంకేదో చెప్పబోతున్న అతన్ని మధ్యలోనే ఆపేసి...

"నువ్వు ఎన్నైనా చెప్పు హనుమంతూ! నువ్వు చేసింది తప్పు. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లు నీక్కావలసిన వస్తువు ఆనంద్ తన పేరుమీద అప్పు చేసి కొనిచ్చినందుకు కృతజ్ఞతగా ప్రతినెలా ఠంచన్‌గా డబ్బు కట్టవలసింది పోయి ఇలా చెయ్యడం తప్పు"

"ఇప్పుడు నీ టీవీని మేం తీసుకుపోతున్నాం. ఇప్పటివరకూ నువ్వు కట్టవలసిన మొత్తం కట్టడమే కాకుండా మిగిలిన ఇన్‌స్టాల్‌మెంట్స్ డబ్బులు కూడా కట్టేసి మళ్లీ నీ టీవీని నువ్వు తెచ్చుకో. అలా నువ్వు చెయ్యకపోతే టీవీ అమ్మేసుకుని మాకు రావలసిన డబ్బులు మేం రాబట్టుకుంటాం"అంటూనే మరొక మాటకు అవకాశం ఇవ్వకుండా చకచకా కేబుల్ కనెక్షన్ తీసేసి ఆ కలర్‌టీవీ స్విచ్ ఆఫ్ చేసేసి అమాంతం టీవీని పైకిలేపి "పదరా ఆనంద్" అంటూ రమణ అనడం, అంతకుముందే మేం ప్లాన్‌చేసుకున్నట్లుగానే నేను చకచకా బండిని స్టార్ట్ చెయ్యడం ఇద్దరం ముందుకు దూసుకుపోవడం జరిగింది.

***

ఆ తర్వాత ఒకవారానికి వచ్చాడు హనుమంతు.

నాకు రావాల్సిన డబ్బులు, ఆ తర్వాత కట్టవలసిన ఇన్‌స్టాల్‌మెంటు డబ్బులు కూడా నా చేతిలో పెట్టి ముందు మాట్లాడకుండా తన టీవీని పట్టుకుపోయాడు హనుమంతు బుద్ధిగా.

***

మర్నాడు హోటల్లో పార్టీ చేసుకుంటూండగా రమణకు చెప్పాను "థ్యాంక్స్‌రా!" అంటూ చిన్నగా నవ్వుతూ.


ఇప్పుడప్పుడే చేతికి అందవనుకున్న మొండిబాకీ వసూలైన ఆనందంతో.

"చూడరా ఆనంద్! ఈ కాలంలో వేరొకరి డబ్బుతో జల్సా చేసే కులాసా పురుషులు, స్వార్థపరులే ఎక్కువగా ఉన్నారు. కాబట్టి సాయం చేసేముందు ఆలోచించి చెయ్యాలిరా నువ్వు. ఏమైనా సరే! నువ్వు మారాలిరా" అంటూ ఖచ్చితంగా చెప్పేశాడు రమణ వేరొకసారి ఇలాంటి రిస్క్ పనులు చేస్తే నేనిక కాపాడనన్నట్లుగా.

అలాగేనన్నట్లుగా బుద్ధిగా తలూపాను.

నా మేలుకోరే స్నేహితుడు చెప్పిన సలహాను పాటించడానికి మానసికంగా సన్నద్ధమవుతూ.

★



## కాలక్షేపం

'రోజురోజుకీ మీలో అందం పెరిగిపోతోంది ఏంటీ సంగతి?' అని రాణీ ముఖర్జీని అడిగితే కన్పించిన వంటకాన్నల్లా తినకపోవడం అని బదులిచ్చింది. మొన్నామధ్య ఓ హోటల్‌లో జరిగిన పార్టీలో సెంట్రాఫ్ అట్రాక్షన్‌గా నిలిచిన రాణీముఖర్జీ కెమేరాలకి అందమైన ఫోజులిచ్చింది. సునీతాకపూర్, ఫరాఖాన్, నీతూ కపూర్, రేణూ చోప్రా తదితరులు హాజరైన ఈ ఫంక్షన్‌లో రాణీ అందరితో ఎంతో హేపీగా తిరిగింది. ఐస్‌క్రీమ్‌లు, కుల్ఫీలు తింటూ అందరితో కలిసిపోయిందిట.

